మంగళవారం 07-5-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 327, పేజీలు: 4 | ₹6
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD
EPAPER.MUNDADUGU.COM
దినపత్రిక

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## కేసీఆర్ బాటలో నడుస్తున్న రేవంత్‌రెడ్డి

- అధికారంలోకి రాగానే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తాం
- పెద్దపల్లి ప్రచార సభలో జేపీ నడ్డా

**ముందడుగు కరీంనగర్:**

డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారని, కేంద్ర అందించిన పీఎంజేవై స్కీమ్‌ను నాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ ఉపయోగించుకోలేదని ఇప్పుడు ఆయన బాటలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడుస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి గోమాస

మిగతా 2లో

## రైతు భరోసా



# నిధులు విడుదల

### ఈసీ అనుమతితో ప్రభుత్వం ఉత్తర్వులు

**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణలో అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతులకు పరిహారంతో పాటుగా రైతు భరోసా నిధులను కూడా విడుదల చేసింది. ఈ మేరకు ఈసీ నుంచి అనుమతులు తీసుకుని ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. తెలంగాణలో పంట నష్టం నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. నిధుల విడుదలకు ఈసీ అనుమతించడంతో రూ. 15,81,14,000లను విడుదల చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 15,814 ఎకరాల్లో పంట నష్టం జరగగా.. 15,246 మంది రైతులకు పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమలవుతున్నా సరే ప్రభుత్వం ఈసీ నుంచి అన్ని అనుమతులు తీసుకుని రైతులకు నష్టపరిహారంతో పాటుగా.. రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయడంతో రైతులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు రైతు భరోసా వేయకుండా మోసం చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తుండగా.. గతంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా, పంట నష్టం నిధులను విడుదల చేసారు.



### యువకుడిపై ఒక మహిళ
## ఫేక్ రేప్ కేసు

వివరాలు 2లో



## భారీ వర్షాలు వరదలతో వణుకుతున్న బ్రెజిల్

వివరాలు 3లో

### ఈడీ, సీబీఐ కేసుల్లో
## కవితకు షాక్

- ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి
- బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన కోర్టు




వివరాలు 2లో

### జగన్ విషయంలో మారిన
## మోడీ స్వరం

- ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం
- అవినీతిలో మాత్రం నంబర్‌వన్ అంటూ ఆరోపణ
- చంద్రబాబు హయాంలోనే అభివృద్ధి అని వెల్లడి



వివరాలు 2లో



## వడదెబ్బతో స్పృహ కోల్పోతే నీళ్లు తాగించకండి

వివరాలు 4లో

ముందడుగు
మంగళవారం, 07-5-2024, హైదరాబాద్

## కేసీఆర్ బాటలో నడుస్తున్న రేవంత్‌రెడ్డి


మొదటిపేజీ తరువాయి

శ్రీనివాస్‌ను ఈసారి ఎన్నికల్లో తప్పకుండా గెలిపించాలని ఓటర్లను కోరారు. కేంద్రంలో మూడోసారి మోడీ సర్కార్ అధికారంలోకి రాగానే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీని తమ పార్టీ పూర్తి చేస్తుందన్నారు. పనిలోపనిగా మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. రానున్న రోజుల్లో భారత్.. ప్రపంచం లోనే నెంబర్ వన్‌గా మారుతుందన్నారు.

## ఈడీ, సీబీఐ కేసుల్లో కవితకు షాక్

**ముందడుగు ఢిల్లీ:**

ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బిగ్ షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కేసులో ఈడీ, సీబీఐ కేసుల్లో ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా సోమవారం తీర్పు ఇచ్చారు. ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా కవిత బెయిల్ పిటిషన్లపై ఆమె తరఫు లాయర్లతో పాటు ఈడీ, సీబీఐ తరఫున లాయర్లు సైతం వాదనలు వినిపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అరెస్ట్ చేశారని.. ఈడీ కస్టడీలో ఉండగానే సీబీఐ ఆమెను అరెస్ట్ చేసిందని కోర్టుకు ఆమె తరఫున న్యాయవాది సింఘ్వి వాదించారు. ఆమె పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కేసును ప్రభావితం చేయలేదని గుర్తు చేశారు. ఏడేళ్ల లోపల పడే శిక్ష ఉన్న కేసులో అరెస్ట్ అవసరం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై ఈడీ, సీబీఐ తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. కవితకు బెయిల్ ఇస్తే.. సాక్షులను ప్రభావితం చేస్తారని చెప్పారు. ఈ కేసులో ఆమె కీలక సూత్రధారి అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం కూడా ఉందని కోర్టుకు తెలిపారు. ఈ కేసులో కవిత కింగ్ పిన్ అని.. కవితకు బెయిల్ ఇవ్వొద్దని అన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. ఈడీ, సీబీఐ వాదనలతో ఏకీభవిస్తూ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.



## జగన్ విషయంలో మారిన మోడీ స్వరం

**ముందడుగు ఆంధ్రప్రదేశ్:**

ఏపీ ప్రజలు వైసీపీకి ఐదేళ్లు అవకాశం ఇచ్చారని, కానీ వైసీపీ రాష్ట్రానికి ఏమీ చేయలేదని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. వైసీపీ పాలనలో ఏపీ అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. ఏపీలో ఎన్డీయే కూటమి తరుపున రాజమండ్రిలోని వేమగిరిలో నిర్వహించిన భారీ బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ.. వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించిన మోడీ.. అభివృద్ధి శూన్యం, అవినీతిలో మాత్రం నంబర్‌వన్ అంటూ ఆరోపించారు. ఐదేళ్లల్లో ఏపీలో ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా నడుస్తోందని ఆరోపించారు. వైసీపీకి ఆర్థిక క్రమశిక్షణ లేదని అన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్న వైసీపీ.. ఐదేళ్లలో ఒక్క రాజధాని కూడా ఏర్పాటు చేయలేదని తప్పుబట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీ అభివృద్ధి అనే పట్టాలపై పరిగెత్తిందన్న మోడీ.. వైసీపీ హయాంలో ఏపీలో అభివృద్ధి పట్టాలు తప్పిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుపైనా వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న ప్రధాని.. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఈ పరిస్థితి మారుస్తామని అన్నారు. మే 13వ తేదీ ఏపీ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలవుతుందని అన్నారు.

# పోలింగ్ రోజు రాపిడో బంపర్ ఆఫర్

## ఓటర్లకు ఉచిత వాహన సేవలు




**ముందడుగు:**

ఓటు వేయడానికి వెళ్లే వారికి బైక్ ట్యాక్సీ సేవల సంస్థ రాపిడో బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఉచితంగా సేవలు అందించనుంది. మే 13న పోలింగ్ రోజు హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని ఓటర్లకు ఉచిత వాహన సేవలను అందించనుంది. దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా, పోలింగ్ రోజున ఓటింగ్‌ను ప్రోత్సహించడానికి రాపిడో తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారితో కలిసి పని చేస్తుంది. పోలింగ్ రోజున 100 నగరాల్లో 10 లక్షల మంది ఓటర్లకు సర్వీస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలు మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల వంటి వివిధ లోక్‌సభ స్థానాల పరిధిలోకి ఓటర్లు ఈ ఉచిత సర్వీస్ ను ఉపయోగించుకోవచ్చు. హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సిఇఒ వికాస్ రాజ్, రాపిడో చొరవను ప్రశంసించారు.

# యువకుడిపై ఒక మహిళ ఫేక్ రేప్ కేసు

- 54 నెలల తర్వాత నిర్దోషిగా విడుదల
- ఫేక్ కేసు పెట్టిన మహిళపై కోర్టు సంచలన తీర్పు

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**



ఒక యువకుడిపై ఒక మహిళ ఫేక్ రేప్ కేసు పెట్టింది. ఫేక్ రేప్ కేసు కారణంగా ఆ యువకుడు నాలుగేళ్లు జైల్లో గడపాల్సి వచ్చింది. చివరకు అసలు నిజం బయటపడడం వల్ల 54 నెలల తర్వాత నిర్దోషిగా బయటపడ్డాడు. అయితే ఫేక్ రేప్ కేసు పెట్టిన మహిళకు కోర్టు జైలు శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు విధించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీకి చెందిన ఓ మహిళ డిసెంబర్ 2,2019న తన కూతురిపై అత్యాచారం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అజయ్ అలియాస్ రాఘవ్ అనే యువకుడు తన 15 ఏళ్ల కూతురిని నమ్మించి ఢిల్లీకి తీసుకెళ్లాడని, మత్తు పదార్థాలు ఇచ్చి అత్యాచారం చేశాడని ఆ మహిళ తన ఫిర్యాదులో తెలిపింది. కేసు నమోదు చేసిన పోలీసులు అజయ్ ని కోర్టులో హాజరుపరిచారు. అజయ్ తనపై అత్యాచారం చేశాడంటూ బాలిక కూడా మొదట వాంగ్మూలం ఇచ్చింది. దీంతో ఈ కేసు అప్పటి నుంచి పెండింగ్లో ఉండగా నిందితుడు నాలుగేళ్లుగా జైలులో ఉన్నాడు. ఆ తర్వాత కోర్టులో విచారణలో తన వాంగ్మూలం తప్పని న్యాయమూర్తి ఎదుట ఆ బాలిక చెప్పింది. అజయ్ తనకు ఎలాంటి హాని చేయలేదని, అతడు తనని ఢిల్లీకి కూడా తీసుకెళ్లలేదని తెలిపింది. దీంతో అజయ్ను నిర్దోషిగా ప్రకటించింది అడిషినల్ సెషన్స్ కోర్టు. తప్పుడు కేసు పెట్టినందుకు ఆ బాలిక తల్లిపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీంతో పాటు ఆ అమాయకపు యువకుడు శిక్ష అనుభవించినన్ని రోజులు మహిళను కూడా జైలులో ఉంచాలని జడ్జి ఆదేశించారు. దీంతో పాటు రూ.5,88,822 జరిమానా విధించారు. ఈ జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలల పాటు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చారు. కోర్టు తీర్పుతో మహిళకు కళ్లు బైర్లుగమ్మాయి.

### ఇన్‌స్టాల్‌మెంట్‌లో బైక్ తీసుకొన్న యువకులు

# బ్యాంకులో రాజాసింగ్ నంబర్ ఇచ్చారు

**ముందడుగు క్రైం:**

హైదరాబాద్ లో కొందరు వ్యక్తులు ఇన్ స్టాల్ మెంట్ లో బైక్ తీసుకొని యాక్సిస్ బ్యాంకును తప్పుదోవ పట్టించారు. లోన్ కట్టలేక ఎమ్మెల్యే రాజాసింగ్ ఫోన్ నెంబర్ ఇచ్చి స్మార్టుగా తప్పించుకున్నారు. షేక్ మహమ్మద్ అనే వ్యక్తి తన పేరు మీద బైక్ తీసుకున్నాడు. దీని కోసం యాక్సిస్ బ్యాంకులో లోన్ తీసుకున్నాడు. రికవరీ కోసం ఇబ్బంది పెడతారేమోనన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే రాజాసింగ్ ఫోన్ నంబర్ బ్యాంకుకు ఇచ్చాడు. దీంతో లోన్ కట్టాలి అంటూ యాక్సిస్ బ్యాంకు నుంచి రాజాసింగ్ కు తరచూ ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఇర్ఫాన్ అనే వ్యక్తి మీ నంబర్ ఇచ్చారంటూ టెలికాలర్ ఆయనకు సమాధానం ఇచ్చారు. దీనిపై రాజాసింగ్ మండిపడ్డారు. ఎవరి పడితే వారు నెంబర్ ఇస్తే ఎవరికి పడితే వారికి కాల్ ఎలా చేస్తారు? అని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



ముందడుగు
మంగళవారం, 07-5-2024, హైదరాబాద్

# భారీ వర్షాలు వరదలతో వణుకుతున్న బ్రెజిల్

**పూర్తిగా స్తంభించిపోయిన జనజీవనం ▪ 78 మంది మృతి.. సుమారు 105 మంది గల్లంతు**

**ముందడుగు బ్రెజిల్:**

గత కొన్ని రోజులుగా బ్రెజిల్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు జనాలు అల్లాడుతున్నారు. దేశంలో పెద్ద ఎత్తున వరదలు పోటెత్తాయి. దీంతో అక్కడ జన జీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఈ వర్షాలకు రియో గ్రాండ్ డొ సుల్ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. దీంతో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ 78 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 105 మంది గల్లంతైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. వరదలకు 155 మందికిపైగా గాయపడినట్లు పేర్కొంది. సుమారుగా లక్ష మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనట్లు తెలిపింది. ఉరుగ్వే, అర్జెంటీనాకు సరిహద్దున ఉన్న




రాష్ట్రంలోని దాదాపు 500 నగరాల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మందిని వరదలు ప్రభావితం చేసినట్లు వెల్లడించింది. పెద్ద ఎత్తున్న వచ్చిన వరదల కారణంగా పలు నగరాల్లో రోడ్లు పూర్తిగా నాశనమయ్యాయి. ప్రధాన నగరాలను కలిపే వంతెనలు ధ్వంసమయ్యాయి. వర్షాల కారణంగా కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. చాలా ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్, సమాచార వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి. సుమారు నాలుగు లక్షల మందికిపైగా ప్రజలు అంధకారంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టింది. సైన్యాన్ని కూడా రంగంలోకి దించింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గాయాల పాలైన వారికి చికిత్స అందిస్తున్నారు. రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్లలో సహాయం చేసేందుకు రెండ్రోజుల కిందటే 626 దళాలలతోపాటు, 12 విమానాలు, 12 బోట్లను మోహరించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని విచారం వ్యక్తం చేశారు.

# నాన్న చనిపోయాడు, అమ్మ వదిలేసింది

- 10 ఏళ్లకే వ్యాపారం మొదలెట్టిన జస్‌ప్రీత్
- బాలుడి కష్టానికి ఆనంద్ మహీంద్రా ఫిదా

**ముందడుగు ఢిల్లీ:**

కష్టాలు లేని మనిషి అంటూ ఎవరు ఉండరు. ప్రతి ఒక్కరికి కష్టాలు, సమస్యలు ఉంటాయి. బతకడానికి, సక్సెస్ అవ్వడానికి ప్రతి క్షణం పోరాటం చేయాల్సి ఉంటుంది. కానీ కొంతమంది మాత్రం తమకు ఎదురయ్యే సవాళ్లను స్ఫూర్తిగా మార్చుకొని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు. అలాంటి వారిలో ఒకడు పదేళ్ల జస్‌ప్రీత్. ఈ బాలుడు ఇప్పుడు ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారాడు. జస్‌ప్రీత్‌కు కేవలం 10 ఏళ్ల వయస్సు ఉంటుంది. ఇటీవల తండ్రి అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ బాధ్యతలను తన భుజాన వేసుకున్నాడు. చదువుతో పాటు, రోడ్డుపక్కన స్టాల్ పెట్టి రోల్స్ అమ్మి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడి కథను ఒక ఫుడ్ వ్లాగర్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. జస్‌ప్రీత్ స్టోరీ చాలా మంది హృదయాలను కదిలించింది. అతడు ఫుడ్ తయారు చేస్తూ తన గురించి చెప్పిన వీడియో వైరల్ అయింది. దీన్ని చూసిన నెటిజన్లు, బాలుడి కష్టానికి ఫిదా అవుతున్నారు. జస్‌ప్రీత్ తల్లి అతన్ని, 14 ఏళ్ల





అక్కను వదిలి వెళ్లిపోయిందని తెలిసి చాలామంది షాక్ అవుతున్నారు. తల్లిదండ్రులు లేకపోయినా భయపడకుండా కష్టపడుతున్న అతని ధైర్యాన్ని చూసి స్ఫూర్తి పొందుతున్నారు. ఈ వీడియోను ప్రముఖ భారత పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేసి, బాలుడి గొప్పతనాన్ని మెచ్చుకున్నారు. ఢిల్లీలో రోడ్డు పక్కన స్టాల్‌లో ఎగ్ రోల్స్ అమ్ముతున్న జస్‌ప్రీత్ వీడియో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా దృష్టికి వచ్చింది. తండ్రి మెదడు వ్యాధితో మరణించడంతో బాలుడు చిన్నతనంలోనే స్టాల్‌ను నడిపే బాధ్యతను భుజాలకు ఎత్తుకున్నాడని తెలిసి ఆయన చలించిపోయారు. జస్‌ప్రీత్ కాంటాక్ట్ వివరాలను అడిగారుజ మహీంద్రా ఫౌండేషన్ ద్వారా బాలుడి విద్యకు సహాయం చేసేలా చూస్తామని చెప్పారు. ముందు 'సరబ్‌జీత్ సింగ్' అనే ఇన్‌స్టాగ్రామ్ యూజర్ జస్‌ప్రీత్ వీడియోను షేర్ చేశారు. దీన్ని చూసిన నెటిజన్లు, జస్‌ప్రీత్ కష్టపడి పనిచేసే తత్వాన్ని ప్రశంసించారు. ఈ వీడియో ఏడు రోజుల క్రితం షేర్ చేయగా ఇప్పటికే 10 లక్షల పైగా వ్యూస్ వచ్చాయి. జస్‌ప్రీత్ వీడియోపై సోషల్ మీడియాలో నెటిజన్లు పాజిటివ్ కామెంట్స్ చేశారు.



# రహదారిపై గుంతలకు కొత్త టెక్నిక్..

## దానంతట అదే పూడుకుపోయే సాంకేతికత సిద్ధం

**ముందడుగు జాతీయం:**

దేశంలోని చాలా ప్రాంతాల్లోని రహదారుల్లో గుంతల సమస్య నిత్యం వాహనదారులను వేధిస్తూనే ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. వీటివల్ల ప్రయాణ సమయం పెరగడం, వాహనాలు పాడవడం, ట్రాఫిక్ జామ్ వంటి ఇక్కట్లే కాదు.. కొన్నిసార్లు వాహనదారులు ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలూ ఉంటున్నాయి. దీనికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పరిష్కారం కనుక్కొనేందుకు సిద్ధమైంది. రహదారిపై గుంత ఏర్పడినప్పుడు దానంతట అదే పూడుకుపోయే సాంకేతికతతో పని చేస్తోంది.

సాధారణంగా రహదారులపై ఏదైనా గుంత ఏర్పడితే మళ్లీ దాన్ని మాన్యువల్‌గా పూడ్చాల్సిందే. ముఖ్యంగా వర్షాకాలంలో వస్తే ఈ గుంతల్లో నీరు నిలిచిపోయి రోడ్లు మరింత పాడవుతున్నాయి. అలా కాకుండా చిన్నపాటి గుంత లేదా పగుళ్లు ఏర్పడగానే దానంతట అదే పూడుకుపోయేందుకు గానూ రహదారుల నిర్మాణంలో సెల్ఫ్ హీలింగ్ మెటీరియల్‌ను వాడనున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వర్గాలు తెలిపాయి. స్టీల్ ఫైబర్స్, తారు కలిపిన పదార్థాన్ని ఇందులో వాడతారు. గుంత ఏర్పడగానే తారు హీట్ అయ్యి దానంతట అదే పూడుకుపోతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కొన్ని జాతీయ రహదారులపై దీన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పరీక్షిస్తోంది. ఈ మెటీరియల్‌ను వినియోగించడం వల్ల ఎంతమేర ప్రయోజనం కలగనుంది..? దానికయ్యే ఖర్చు ఎంత? వంటివీ అంచనా వేయనుంది.

# ఇంటింటికీ భారత సుదర్శన్ ప్రచారం..!

**ముందడుగు హైదరాబాద్:**



ప్రముఖ సామాజిక, రాజకీయ ఉద్యమ నేత 'భారత సుదర్శన్' ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఓటర్లను, ప్రజలను నేరుగా కలుస్తూ.. ఒక సామాన్యుడిగా ఎంపీగా పోటీ చేస్తున్నానని, ఆశీర్వదించి ఓట్లేయాలని వారిని కోరుతున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. బడా భూస్వాములు గెలిపిస్తే వారి స్వలాభం చూసుకుంటారని, సామాన్యుల ప్రతినిధి అయిన నన్ను గెలిపిస్తే ప్రతి క్షణం ప్రజల మధ్యనే ఉంటానన్నారు. అవినీతిపరులు, భూకబ్జాకోరులు, సెటిల్మెంట్లు చేసేవారిని ఓట్లేసి మన గొయ్యిని మనమే తవ్వుకోవద్దన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కష్టాలు, కన్నీళ్ల నుంచి వచ్చిన ఉద్యమ నేతనన్నారు. తన 'గాజులు' గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని భారత సుదర్శన్ ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో శ్రీనివాస్, ప్రకాష్, వెంకటయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ముందడుగు
మంగళవారం, 07-5-2024, హైదరాబాద్

## వడదెబ్బతో స్పృహ కోల్పోతే

# నీళ్లు తాగించకండి

### రానున్న రోజుల్లో మరింత తీవ్రంగా వడగాలులు

### కేంద్ర ఆరోగ్య శాఖ పలు ఆదేశాలు జారీ

**ముందడుగు జాతీయం:**



వడదెబ్బ తగిలితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కేంద్ర ఆరోగ్య శాఖ ఓ ప్రకటన చేసింది. ఆ సమయంలో చేయకూడనివి ఏంటో కూడా వివరించింది. వడదెబ్బ తగిలి స్పృహ కోల్పోయిన వ్యక్తికి చాలా మంది వెంటనే నీళ్లు తాగించే ప్రయత్నం చేస్తారు. ఇది చాలా ప్రమాదకరం అని వెల్లడించింది ఆరోగ్య శాఖ. ఎవరైనా స్పృహలో లేనప్పుడు నీళ్లు తాగించకూడదని స్పష్టం చేసింది. రానున్న రోజుల్లో వడగాలులు తీవ్రతరమయ్యే ప్రమాదముందని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది.

"వడగాలులు తీవ్రతరమవుతున్నాయి. మనం ముందస్తు జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి. వడగాలులతో ఎప్పుడైనా మీకు ఇబ్బందిగా అనిపిస్తే వెంటనే రీహైడ్రేట్ అయ్యేందుకు నీళ్లు ఎక్కువగా తీసుకోండి. వదులుగా ఉన్న దుస్తులే వేసుకోండి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలి. శరీరం అంతా కోల్డ్ స్పాంజింగ్ చేయాలి. స్పృహలో లేకపోతే మాత్రం బలవంతంగా నీళ్లు తాగించే ప్రయత్నం చేయొద్దని కేంద్ర ఆరోగ్య శాఖ పలు జాగ్రత్తలు చెప్పింది.

#### స్పృహ కోల్పోతే ఎందుకు నీళ్లు తాగించకూడదు..?

సాధారణంగా స్పృహలో లేని వ్యక్తి నీళ్లు మింగే స్థితిలో ఉండడు. అలాంటప్పుడు బలవంతంగా నీళ్లు తాగిస్తే అవి నేరుగా కడుపులోకి కాకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతాయి. అదే జరిగితే న్యుమోనియా వచ్చే ప్రమాదముంది. శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది తలెత్తుతుంది. అంతే కాదు. ఇలాంటి స్థితిలో నీళ్లు తాగిస్తే రక్తనాళాల్లో ఎలక్ట్రోలైట్ల అసమతుల్యతకు దారి తీస్తుంది. ఫలితంగా గుండె కొట్టుకునే తీరు మారడంతో పాటు ఫిట్స్ వచ్చే ప్రమాదమూ ఉంది. పైగా ఇలా నోటి ద్వారా నీళ్లు అందించి రీహైడ్రేషన్ చేయాలని చూస్తూ కూర్చుంటే ఫస్ట్ ఎయిడ్ అక్కడితోనే ఆగిపోతుంది. వైద్యం అందించడానికి ఆలస్యమైపోతుంది. ఇది పూర్తిగా ఆ వ్యక్తి స్పృహ కోల్పోయే ప్రమాదానికి దారి తీస్తుంది. వడదెబ్బ తగిలినప్పుడే కాకుండా ఓ వ్యక్తి ఎప్పుడు ఇలా స్పృహ కోల్పోయినా బలవంతంగా నీళ్లు ఇవ్వకూడదని వైద్యులు సూచిస్తున్నారు. స్పృహ కోల్పోయిన వ్యక్తి కోమాలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. గాలి వెలుతురు ధారాళంగా ఉన్న చోట ఆ వ్యక్తిని ఉంచాలి. తలను నెమ్మదిగా ఓ వైపు వాల్చాలి. ఆ వ్యక్తి శ్వాస తీసుకుంటున్నాడా లేదా అన్నది గమనించాలి. ఏదైనా సమస్య అనిపిస్తే వెంటనే సిపిఆర్ చేయాలి.



## ప్రచారంలో జేడీతో

# నడుస్తున్న యువత

- జై భారత్ మేనిఫెస్టో పై విస్తృత చర్చ..
- ఊపందుకున్న లక్ష్మినారాయణ ప్రచారం

**ముందడుగు విశాఖపట్నం:**

ఉత్తర విశాఖలో మాజీ జెడీ లక్ష్మినారాణ ప్రచారానికి మహిళలు, విద్యావంతులు, యువత నుంచి విశేష అదరణ లభిస్తోంది. లక్ష్మినారాయణ గెలుపు కోసం విద్యావంతులు, యువత స్వతంత్రంగా భారీగా తరలివస్తున్నారు. ధన రాజకీయాలకు కుల రాజకీయాలకు స్వస్తి పలకాలని ఉత్తర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జేడీకి మద్దతు పెరిగింది. నిస్వార్థపాలనకు నిజాయితీ పాలనకు నిలువుటద్దంలా ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్న జేడీ లక్ష్మీనారాయణ చట్టసభలలో గెలిపిస్తే మరింత మంది యువతకు పేదలకు న్యాయం చేకూరుతుందని భావిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మర్రిపాలెం ప్రాంతంలో లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారానికి విశేష ఆదరణ లభించింది. ఉత్తర నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై లక్ష్మినారాయణ విస్తృత ప్రచారాన్ని నిర్వహించడంతో మురికివాడల ప్రాంతాలలో ప్రజలకు భరోసా లభించింది.

#### మేనిఫెస్టోపై ప్రజల్లో మొదలైన చర్చ

జై భారత్ పార్టీ విడుదల చేసిన 34 అంశాలతో కూడిన మేనిఫెస్టో పై నియోజకవర్గంలో విస్తృత చర్చ మొదలైంది. హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చిన నిజమైన రాజకీయ నేతగా లక్ష్మీనారాయణకు ఇతర పార్టీల నేతలు కూడా మద్దతు తెలియజేస్తున్నారు. ధన రాజకీయాలు రాజ్యమేలుతున్న పార్టీలు అమలు కాని హామీలు ప్రజలకు చెప్పడం పరిపాటిగా మారిపోయిందని లక్ష్మినారాయణ ఆచరణ సాధ్యంతో 34 అంశాలతో కూడిన మేనిఫెస్టో నూతన వరవడికి నాంది పలికిందని ఉత్తర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చనీయాంసంగా మారింది. ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో లక్ష్మీనారాయణ సరైన వ్యక్తిని అందరూ భావిస్తున్నారు. దీంతో ప్రత్యర్థులలో ఆందోళన మొదలైంది. ఎన్నికలు మరో ఆరు రోజుల్లో జరిగిన నేపథ్యంలో సైలెంట్ ఓటింగ్ లక్ష్మీనారాయణకే అన్న అభిప్రాయం మేధావులు వ్యక్తం చేస్తున్నారు. ఈవిధంగా అందరి అంచనాలు తలక్రిందులు చేస్తూ ఉత్తరంలో జేడీ ముందంజలో ఉన్నారు.





# బిఎఎస్ఎఫ్ కొత్త కీటకనాశిని ఎఫికాన్

**ముందడుగు హైదరాబాద్:**




గుచ్చి తిను మరియు రసంపీల్చు పురుగులు భారతదేశంలోని వ్యవసాయ పంటలకు గణనీయంగా ముప్పు కలిగిస్తున్నాయి. పంట ఉత్పాదకతకు మరియు దిగుబడికి ఇవి కలిగించే నష్టం 35 నుంచి 40% ఉంటోంది. సోమవారం ప్రారంభించబడిన బిఎఎస్ఎఫ్ కొత్త కీటకనాశిని ఎఫికాన్‌తో భారతీయ రైతులు ఈ ఇప్పుడు ఈ సవాలును అధిగమించవచ్చు. బిఎఎస్ఎఫ్ కొత్త క్రియాశీల పదార్థం ఆక్సాలియాన్®తో ప్రత్యేక ఫార్ములేషన్‌లో ఎఫికాన్ శక్తివంతమైంది. "బిఎఎస్ఎఫ్‌లో, మేము చేసే ప్రతి ఒక్కటి వ్యవసాయంపై ప్రేమతోనే. రైతుల అవసరాలను అర్థంచేసుకునేందుకు వాళ్ళు చెప్పేది వినడానికి మరియు వాళ్ళతో కలిసి పనిచేసేందుకు మేము కట్టుబడ్డాము. కాబట్టి భూమిపై అతిపెద్ద పని అయిన కీటకాల నుంచి పంటలను రక్షించడం మరియు ఉత్పాదకతను పెంచడమే భారీ సవాలును విజయవంతంగా ఎదుర్కొనేందుకు సహాయపడటానికి మేము మా నైపుణ్యాన్నివినియోగిస్తాము అన్నారు సిమోన్ బర్గ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిఎఎస్ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్, ఆసియా పసిఫిక్.